క్లుప్తంగా

తపాలా వారోత్సవాలు సద్వినియోగం చేసుకోవాలి

ఖానాపూర్: ఈనెల 24వ తేదీ వరకు జరిగే తపాలా పొదుపు వారోత్సవాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నిర్మల్ సబ్ డివిజన్ తపాలా అధికారి షఫీ ఉద్దీన్ ఆదివారం ప్రకటనలో కోరారు. తపాలాశాఖ ప్రవేశపెట్టిన పొదుపు పథకాలైన రికరింగ్ డిపాజిట్ పథకం, ఆడపిల్లల కోసం సుకన్య సమృద్ధి యోజన పథకం తదితర స్కీంలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇండియన్ పోస్టల్ పేమెంట్ బ్యాంకింగ్ ద్వారా ఆన్‌లైన్ లావాదేవీలను జరుపుకోవచ్చన్నారు.

'ఖదీర్‌ఖాన్ కుటుంబానికి న్యాయం చేయాలి'

ఖానాపూర్: మెదక్ జిల్లాకు చెందిన ఖదీర్‌ఖాన్ మృతిపై విచారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవడంతో పాటు బాధిత కుటుంబానికి రూ.50 లక్షలు అందించి న్యాయం చేయాలని తెలంగాణ ముస్లిం హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు షబ్బీర్‌పాషా డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఖదీర్‌ఖాన్ మరణానికి కారణమైన మెదక్ జిల్లా పోలీసుల తీరును తాము ఖండిస్తున్నామన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం ఈ కేసును లాకప్ డెత్‌గా పరిగణించాలన్నారు. ఖదీర్‌ఖాన్‌ను చిత్రహింసలకు గురిచేసిన ఎస్సైతోపాటు ఇద్దరు కానిస్టేబుల్లను వెంటనే ఉద్యోగాల నుంచి తొలగించాలన్నారు. ప్రభుత్వం చర్యలు తీసుకోకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని అన్నారు.

ముగిసిన అఖండ హరినామ సప్తాహం

ముధోల్: మండలకేంద్రంలోని పశుపతినాథ్ ఆలయ ప్రాంగణంలో ఏడు రోజులుగా కొనసాగుతున్న అఖండ హరినామ సప్తాహం ఆదివారం ముగిసింది. వారం రోజుల పాటు శివాలయ ప్రాంగణం భక్తి కీర్తనలతో మార్మోగింది. చివరిరోజు భజన దిండులను గ్రామ కమిటీ ఆధ్వర్యంలో సన్మానించారు.

కేంద్ర పథకాలను వివరించాలి



మాట్లాడుతున్న రాజేశ్వర్‌రెడ్డి

దిలావర్‌పూర్: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సామ రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని సిర్గాపూర్ శక్తి కేంద్రంలో ప్రజాగోస -బీజేపీ భరోసా కార్యక్రమం నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో డా.మల్లిఖార్జున్‌రెడ్డి, శైలేశ్వర్, రాజు, సందీప్, హరీశ్, బ్రహ్మయ్య, భోజన్న పాల్గొన్నారు.

దాతకు సన్మానం



దాతను సన్మానిస్తున్న గ్రామస్తులు

లక్ష్మణచాంద: మండలంలోని మల్లాపూర్ గ్రామంలో శివాలయం అభివృద్ధికి సహకరించిన గ్రామస్తుడు భీమేశ్వర్-స్వప్న దంపతులను మాజీ ఎంపీపీ కేశం లక్ష్మి, ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. మల్లాపూర్‌లోని శివాలయం ముందు షెడ్డు, ఆలయం చుట్టు ప్రహరీ, ధ్వజస్తంభం ఏర్పాటుకు ఇదే గ్రామానికి చెందిన భీమేశ్వర్-స్వప్న దంపతులు రూ.22 లక్షలు వెచ్చించి పనులు చేపట్టారు. ఆదివారం ఆలయంలో ప్రత్యేక పూజల అనంతరం అన్నదానం చేశారు. ఈ సందర్భంగా దాతలను మల్లాపూర్ ఎంపీటీసీ కేశం లక్ష్మి, ఆలయ కమిటీ సభ్యులు శాలువా, మెమొంటోతో సత్కరించారు. అన్నదానం దాతలు ప్రసాద్-మంజుల, ఆలయ కమిటీ సభ్యులు కేశం రమేశ్, ఆశన్న, కేశం శ్రీనివాస్, హన్మాండ్లు, సురేశ్, గంగయ్య, ముత్తన్న, వినోద్, రాజన్న, సర్పంచ్ రవి, షాదుల్లా పాల్గొన్నారు.

సీసీ కెమెరాలు ప్రారంభం

నిర్మల్‌టౌన్: జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ మార్గ్‌లో సీసీ కెమెరాలను ఆదివారం నిర్మల్ డీఎస్పీ జీవన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కాలనీలో 16 సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. నేరాల నియంత్రణకు, అపరిచితులను గుర్తించేందుకు ఈ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

ఖానాపూర్: పట్టణంలోని తొమ్మిదో వార్డు నుంచి డబుల్ బెడ్ రూం ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్నవారు దరఖాస్తుల్లో తప్పులను సరి చేసుకునేందుకు నేడు నిర్వహించే సమావేశం సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ రాజేందర్ కోరారు. ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. శాంతినగర్‌లోని ఒడ్డెర సంఘంలో సోమవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు అధికారులు జరిపే సర్వేకు దరఖాస్తుదారులు వచ్చి తమ వివరాలను సరి చూసుకోవాలని కోరారు.



మామడ మండలం పొన్కల్‌లో..



ఖానాపూర్: రాజురలో జయంతి నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు



భైంసారూరల్: సుంక్లిలో శివాజీ జయంతి నిర్వహిస్తున్న నేతలు

ఛత్రపతి శివాజీకి ఘన నివాళి

జిల్లా వ్యాప్తంగా ఛత్రపతి శివాజీ జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. వివిధ సంఘాల నాయకులు, రాజకీయ పార్టీల నాయకులు తమ గ్రామాల్లోని ఛత్రపతి విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలు ప్రాంతాల్లో ర్యాలీలు తీశారు. హైందవ సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించిన శివాజీ సేవలను గుర్తు చేసుకున్నారు. నిర్మల్‌లోని శివాజీ చౌక్‌లో హిందూవాహిని సేవా సమితి అధ్యక్షుడు మెడిసమ్మె రాజు ఆధ్వర్యంలో జయంతి నిర్వహించారు. ముధోల్‌లో ఆరె మరాఠ సంఘం ఆధ్వర్యంలో శివాజీ చిత్రపటంతో బీజేపీ నాయకులు ర్యాలీ తీశారు. జిల్లా కేంద్రంలోని శివాజీ విగ్రహానికి మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్ నివాళులర్పించారు. కార్యక్రమంలో బజరంగ్‌దళ్, విశ్వహిందూ పరిషత్ తదితర సంఘాల నాయకులు పాల్గొన్నారు. పలు చోట్ల పోలీసులు బందోబస్తు నిర్వహించారు. - సాక్షి, నెట్‌వర్క్



కుభీర్ మండలం గోదాపూర్‌లో శివాజీ చిత్రపటంతో ఊరేగింపు నిర్వహిస్తున్న గ్రామస్తులు



ముధోల్‌లో నిర్వహించిన ఊరేగింపులో రామారావ్ పటేల్, మరాఠ సంఘం నాయకులు



లక్ష్మణచాంద: తిర్పెల్లిలో శివాజీ విగ్రహం వద్ద సర్పంచ్ క్రిష్ణారెడ్డి, వీడీసీ సభ్యులు



నర్సాపూర్(జి): కుస్లీ గ్రామంలో వేడుకలు నిర్వహిస్తున్న నాయకులు



నిర్మల్‌చైన్‌గేట్: నాయుడువాడలో శివాజీ విగ్రహం వద్ద విశ్వహిందూ పరిషత్ నాయకులు



తానూరులో పాల్గొన్న నాయకులు, గ్రామస్తులు



సోన్: బొప్పారంలో పాల్గొన్న యూత్ సభ్యులు



దస్తురాబాద్‌లో ర్యాలీ తీస్తున్న యువకులు



కుంటాల: ఓలాలో జయంతి నిర్వహిస్తున్న నేతలు



లోకేశ్వరం: ధర్మోరలో నాయకుల నివాళి



సారంగపూర్: జామ్ గ్రామంలో..



ఖానాపూర్‌లో..



పెంబి: మందపల్లిలో శివాజీ విగ్రహం వద్ద..

రైతుబజార్‌లో..

కూరగాయలు	కిలో(రూ.లో)
టమాటా	10
వంకాయ	40
బెండకాయ	40
పచ్చిమిర్చి	60
కాకరకాయ	50
బీరకాయ	60
క్యారెట్	80
గోరుచిక్కుడు	60
కొత్తిమీర	100
అల్లం	50
ఎల్లిగడ్డ	60
ఉల్లిగడ్డ	20
ఆలుగడ్డ	25

- నిర్మల్‌టౌన్

సినిమాలు



తిరుమల : సార్
నారాయణ: వినరో భాగ్యము విష్ణు కథ

నేడు బాసర మండల సర్వసభ్య సమావేశం

భైంసా: బాసర మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సోమవారం సర్వసభ్య సమావేశం నిర్వహిస్తామని ఎంపీడీఓ నాగనాథ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు ప్రారంభమయ్యే సమావేశానికి అధికారులు, ప్రజాప్రతినిధులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

రేపు భైంసా సమావేశం..

భైంసారూరల్: భైంసా పట్టణంలోని మండల పరిషత్తు కార్యాలయ ఆవరణలో మంగళవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ గోపాలకృష్ణారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి సభ్యులు సకాలంలో హాజరవాలని.. ఆయా శాఖల అధికారులు తమ పూర్తి నివేదికలతో రావాలన్నారు.

నేడు బీజేపీ జిల్లా అధ్యక్షురాలి రాక

ఖానాపూర్: పట్టణంలోని శ్రీరాంనగర్ కాలనీలో సోమవారం నిర్వహించే బీజేపీ స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌కు జిల్లా అధ్యక్షురాలు పడకంటి రమాదేవి హాజరవుతారని ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు నాయిని సంతోశ్ తెలిపారు. మాజీ ఎంపీ, జిల్లా ఇన్‌చార్జి మ్యానం మహేశ్, తదితరులు హాజరవుతారని.. కార్యకర్తలు సమావేశానికి రావాలని కోరారు.

ఆలయాల్లో కొనసాగిన పూజలు

లక్ష్మణచాంద: రెండో వేములవాడగా ప్రసిద్ధి చెందిన మండలంలోని బాబాపూర్ రాజరాజేశ్వరస్వామి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ఆవరణలో జాగరణ చేసిన భక్తులు ఆదివారం ఉదయం సమీపంలోని వాగులో వాగులో పుణ్యస్నానాలు చేసి శ్రీ రాజరాజేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఉపవాస దీక్షలు విరమించారు. నిర్మల్ డీఎస్పీ జీవన్‌రెడ్డి పూజలు చేయగా సర్పంచ్ శ్రీవిద్య, ఆలయ కమిటీ సభ్యులు డీఎస్పీతోపాటు సీఐ రాంనరసింహరెడ్డి, ఎస్సై రాహుల్ గైక్వాడ్‌ను సన్మానించారు. లక్ష్మణచాంద శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ఎంపీపీ అడ్వాల పద్మ దంపతులు, జెడ్పీటీసీ రాజేశ్వర్ పూజలు చేశారు.

సారంగపూర్: మండలంలోని యాకర్‌పెల్లి బసవేశ్వర ఆలయం, ఆలూరు రాజరాజేశ్వర ఆలయంలో శివుడు అర్ధనారీశ్వర అవతారంలో దర్శనమిచ్చాడు.

భైంసారూరల్: మండలంలోని సిరాల, చుచుంద్, ఇలేగాం, ఖథ్‌గాం, మహాగాం, వానల్‌పాడ్, సుంక్లి, చింతల్‌బోరి గ్రామాల్లో మహాదేవుని మందిరాల్లో మొక్కులు చెల్లించుకున్నారు.

భైంసాటౌన్: పట్టణంలోని శివాలయాల్లో ఆదివారం ఉదయం అన్నపూజ చేశారు.

నిర్మల్‌టౌన్: పండుగతోపాటు పట్టణ శివారులోని గండి రామన్న క్షేత్రం వార్షికోత్సవం పురస్కరించుకొని ఆలయంలో పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ లక్కడి జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన శివపార్వతుల కల్యాణోత్సవంతోపాటు హోమం, అభిషేకం, అన్నపూజ తదితర కార్యక్రమాలను పూజారి అనురాగ్‌శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. సాయి దీక్ష సేవా సమితి సభ్యులు లక్కడి జైపాల్ రెడ్డి, నందు, సోమేశ్ పాల్గొన్నారు.

లోకేశ్వరం: మండలంలోని గోదావరి ఒడ్డున బ్రహ్మేశ్వర ఆలయం, లోకేశ్వరంలోని శివాలయంలో శివపార్వతుల కల్యాణం పండితులు జరిపించారు. లోకేశ్వరం శివాలయంలో త్రిశూల పూజ నిర్వహించగా రాయపూర్‌కాండ్లీ, లోకేశ్వరం, పుస్పూర్, రాజూర, ధర్మోర, పంచగుడి గ్రామాల భక్తులు పాల్గొన్నారు. పంచగుడి సమీపంలోని గోదావరి నది ఒడ్డునున్న నందిపేట్ మండలం ఉమ్మెడ గోదావరి ఉమామహేశ్వరాలయం వద్ద భక్తులు పూజలు నిర్వహించారు.



కుంటాల: ఓలా విఠలేశ్వరాలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి, నాయకులు



ఖానాపూర్ మార్కండేయస్వామి ఆలయంలో..



తానూరు: భోసి కాశీవిశ్వనాథ్ ఆలయంలో..

ఖానాపూర్: మండలంలోని రంగపేట, దిలావర్‌పూర్ రాజరాజేశ్వరస్వామి ఆలయాలతోపాటు తర్లపాడ్ ఓంకారేశ్వరాలయం, పాత ఎల్లాపూర్, ఖానాపూర్ అన్నపూర్ణ మహదేవాలయం, గంగగౌరీ ఆలయం, మార్కండేయ ఆలయం, బాదనకుర్తి, గంగాయిపేట్ శివాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

తానూరు: మండలంలోని భోసి గ్రామంలోని కాశీవిశ్వనాథ్ ఆలయం, బోరిగాం గుట్ట ప్రాంతంలోని మహాదేవుడి ఆలయం, తొండాలలో శివాలయం, ఎల్వి గ్రామంలోని రఘునాథ్ గుట్ట ఆలయాల్లో భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. భోసిలో భైంసాకు చెందిన సీతారాంషేట్ కుటుంబసభ్యులు అన్నదానం నిర్వహించారు.

ముధోల్: మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో శ్రీ పశుపతినాథ్ మహాశివాలయంలో శివలింగానికి ప్రత్యేక పూజలు చేశారు. వేదపండితులు శివలింగానికి అన్నపూజ నిర్వహించారు. మహాలక్ష్మీ వీధి చైతన్య యూత్ ఆధ్వర్యంలో భక్తులకు లడ్డూ, పులిహోర అందించారు. సీఐ వినోద్‌రెడ్డి, ఎస్సై తిరుపతి, సిబ్బంది బందోబస్తు ఏర్పాటు చేశారు.

కుంటాల: మండలంలోని ఓలా, శ్రీ విఠలేశ్వర-రుక్మాబాయి, శివాలయం, సూర్యపూర్ రాజరాజేశ్వరాలయం, కుంటాల మహాదేవుడి, శ్రీ ఉమా మహేశ్వరాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుంటాల, ఓలా, సూర్యపూర్ ఆలయాల్లో ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి పూజలు నిర్వహించారు.

నిర్మల్‌చైన్‌గేట్: జిల్లా కేంద్రంలోని నాయుడువాడ శ్రీ గుట్ట వీరాంజనేయ శివాలయంలో శనివారం అర్ధరాత్రి శివపార్వతుల కల్యాణం నిర్వహించారు. ఆదివారం శివాజీ యూత్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు.



బాబాపూర్ ఆలయంలో డీఎస్పీ జీవన్‌రెడ్డి పూజలు



లోకేశ్వరం శివాలయంలో త్రిశూలం పూజ



నిర్మల్‌లో పూజ చేస్తున్న జగన్మోహన్‌రెడ్డి

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- ముధోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి

భైంసారూరల్: రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని మాటేగాం గ్రామంలో శనగ పంట కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. రైతులు కొనుగోలు కేంద్రాల్లోనే పంట విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. ప్రభుత్వం క్వింటాలు శనగ పంటకు రూ.5,335 ధర చెల్లిస్తుందన్నారు. కార్యక్రమంలో చాకెటి లస్మన్న, దేవేందర్‌రెడ్డి, సాయినాథ్, గంగాధర్, గజానంద్, మధుసూదన్, గంగాచరణ్, కృష్ణ, రాము, తదితరులు ఉన్నారు.

అభివృద్ధి పనులకు భూమిపూజ..

కుంటాల: స్వరాష్ట్రంలోనే అభివృద్ధి జరుగుతుందని ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి అన్నారు. మండలంలోని సూర్యపూర్ రాజరాజేశ్వరాలయ ఆవరణలో రూ.45 లక్షలతో నిర్మించే కల్యాణ మండపం, ఓలాలో సీసీ రోడ్డు పనులు, కుంటాలలో శ్రీ వీరాంజనేయ ఆలయం వద్ద బోరుబావి తవ్వించి భూమిపూజ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ అప్కగజ్జారాం యాదవ్, సర్పంచులు కనీశ్ ఫాతీమా, సమత వెంకటేష్, సునిత, ప్రవీణ్‌కుమార్, దాసరి కిషన్, హైమద్, సింగిల్‌విండో చైర్మన్ గజ్జారాం, బీఆర్ఎస్ నాయకులు దత్తాత్రి, బీవీ రమణారావు, బుచ్చన్న, అశోక్‌రెడ్డి, వెంకటేశ్, సాగర్‌రావు, రమణాగౌడ్, శంకర్‌గౌడ్, పోశెట్టి, దశరథ్, ఖదీర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సదర్‌బోనాల పండుగ



బోనాలతో ప్రదక్షిణ చేస్తున్న భక్తులు



కళాకారుల విన్యాసం

ఖానాపూర్: మండలంలోని తర్లపాడ్ గ్రామంలో అగ్గి మల్లికార్జున స్వామికి గ్రామస్తులు ఆదివారం పెద్దఎత్తున సదర్‌బోనాలు సమర్పించారు. ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. బైరి మల్లేష్ ఒగ్గు కళాకారుల బృందం ఆధ్వర్యంలో కళాకారుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. శివసత్తుల పూనకాలు, కళాకారుల విన్యాసాలతో ఆలయ ప్రాంగణం సందడిగా మారింది. కార్యక్రమంలో గ్రామస్తులు పెద్దినర్సయ్య, నగేశ్, పెద్ది మల్లేశ్, గోపు రత్నం, గంగరాజం, మహేశ్, మేకల వెంకటేశ్, రమేశ్, రాజేశ్వర్, వెంకటి, అప్పాల మల్లేశ్, ఊషన్న, భూపతిరెడ్డి, రాజన్న తదితరులు ఉన్నారు.

'అరెస్టు అప్రజాస్వామికం'

ఖానాపూర్: యాత్ర చేస్తున్న వైఎస్సార్‌టీపీ అధ్యక్షురాలు షర్మిలను అరెస్టు చేయడం అప్రజాస్వామికమని ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు పానగంటి నరేశ్ ఓ ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ కుట్రలను ప్రజలు గమనిస్తున్నారని ఆయన పేర్కొన్నారు.